జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శనివారం 28
సెప్టెంబర్ 2024



## ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు




ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. కళాకారులు, చిన్నారులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ వద్ద శుక్రవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు, వివిధ కళాకారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. సంప్రదాయ సంగీతంపై జాన్వీ, జోషిక, ప్రణ్య అనే చిన్నారులు చేసిన స్వాగత ప్రదర్శన, భవ్య, అంజని శ్రీ, పూర్ణిమ పార్థిక చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యం, జానపద గీతాలపై హమీద్, స్వీటీ, లోహిత శ్రీ , శ్రీహిత రాజ్ ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. పర్యాటక వేడుకల సందర్భంగా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన కళాకారుడు వెంకటేశ్వర్లు మాట్లాడే బొమ్మగా చేసిన హాస్య ప్రదర్శన వీక్షకులను విపరీతంగా అలరించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సినీ గీతాలు పాడిన శేఖర్ బాబు, పావని ప్రదర్శన, చిన్నారులు ప్రదర్శించిన జానపద, శాస్త్రీయ నృత్యాలు వీక్షకులను ఆకటుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోస వినేది ఎవరు..?

## ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేపట్టండి...పంటలు ఎండిపోతున్నాయి నీరు ఇచ్చి ఆదుకోండి






కల్లూరు సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి): రైతుల సంక్షేమము దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతుల పక్షాన పని పనిచేయాలనే విశ్వాసంతో 1998 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం లో భారీ మధ్య తరహా నీటిపారుదల శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరావు ప్రత్యేకమైన దృష్టి పెట్టి గిరిజన శాఖ నిధుల నుండి ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలము నుండి ఖాన్ ఖాన్ పేట రైతులకు సుమారు 250 ఎకరాలకు వంద మంది రైతులకు పంటలు సేద్యం చేసేందుకు నీటిని అందించారు.అప్పటినుండి ఎత్తిపోతల పథకం ద్వారా పంటలు పండించుకుంటూ వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు.గత ఆరు నెలల పైబడి ఎత్తిపోతల పథకమునకు ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్, దొంగలు చోరీకి పాల్పడి ట్రాన్స్ఫారం ధ్వంసం చేసి వైర్లను ఎత్తుకెళ్లారు. దీంతో ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా మారింది.దీంతో రైతులు ఆందోళన చెందారు .వరుణుడు కరుణించటంతో వర్షాభావ పరిస్థితులను ఆధారం చేసుకొని సుమారు ఆయకట్టు రైతులు 250 ఎకరాలు వరి నాట్లు వేసి పైరుని బతికించుకుంటూ వచ్చారు.కానీ ఇటు వర్షాలు రాక కాలువ నీళ్లు అందక పొలాలు ఎండిపోయే దశలో ఉండటంతో రైతులు బోరున విలపిస్తున్నారు.చోరీకి గురైన ట్రాన్స్ఫర్ విషయంలో ఎన్ఎస్పి అధికారులు ఇప్పటివరకు దాన్ని పట్టించుకున్న పరిస్థితులు లేవని

- మిగతా9లో

# మహనీయుల జీవితాల నుంచి విలువలను యువత నేర్చుకోవాలి.

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:మహనీయుల జీవితాల నుంచి వారు పాటించిన విలువలను యువత నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సమాజంలో ఆశించిన మార్పు కోసం, ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని తెలిపారు. వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చి కూడా గొప్ప ఆలోచనతో కొండా లక్ష్మణ్ బాపూజీ పని చేశారని అన్నారు. సమాజంలో ఆశించిన మార్పు తీసుకుని రావాలంటే గట్టి ఆలోచన, మంచి మనసు కావాలని అన్నారు. ప్రతి సంవత్సరం మహనీయుల జయంతి వేడుకల నిర్వహణ ద్వారా యువకులు వారి జీవితం నుంచి చాలా నేర్చుకోవాలని అన్నారు. మనం ఆశించిన మార్పు కోసం ఎన్ని కష్టాలు వచ్చినా దృఢంగా ఉండి సాధించాలని చేసి చూపించిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తన జీవితంలో క్విట్ ఇండియా పోరాటం, హైదరాబాద్ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని, ఇది ఆయన జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సిన గొప్ప విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. 40 సంవత్సరాల పాటు ఎన్ని కష్టాలు వచ్చినా పోరాటాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ విడిచి పెట్టలేదని, ఆయన జీవితం నుంచి నేటి యువత ఓపికను నేర్చుకోవాలని అన్నారు. జీవితంలో విజయం మనకు ఒక రోజు, రెండు రోజుల్లో రాదని, ఓపికతో కష్టపడి సాధించిన ఫలితాలే శాశ్వతంగా నిలిచిపోతాయని కలెక్టర్ తెలిపారు. మహనీయులు అందించిన విలువలు ప్రతి రోజు స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి వంటి వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజి చిన్నత నంలోనే తల్లిని కోల్పోయారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారని, తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవితాంతం చిత్తశుద్ధితో పోరాటం సాగించారని, ఆ లక్షణాన్ని మనమంతా నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్లిమాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం తన ఇంటిని, ఆస్తులను ధారాదత్తం చేశారని, ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెండెం జనార్ధన్, బండారు శ్రీను, బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీను, రిటైర్డ్ ఉద్యోగ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, పిల్లల మర్రి కొండలరావు, జిల్లా కోశాధికారి గుడ్ల వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు గుడ్ల శ్రీను, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు టి. సంపత్ కుమార్, చందా వీరభద్రం, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఇందుమూరి సంధ్యారాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం.

## ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి.

వైరా, సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి): మహిళలకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని, మహిళలపై రోజు రోజుకూ లైంగిక దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని, దేశంలో మహిళలపై రోజుకు 80 అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా వాటిని నివారించి మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి అన్నారు. శుక్రవారం ఐద్వా వైరా పట్టణ మహాసభ మచ్చా మణి అధ్యక్షతన స్థానిక ఠాగూర్ విద్యాలయం నందు జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాచర్ల భారతి మాట్లాడుతూ దేశంలో గతంలో ఎన్నడూ చూడని రీతిలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, అయోధ్యలోని రామాలయం ట్రస్ట్ కాంప్లెక్స్ లోనే ఒక యువతిపై సామూహిక లైంగికదాడి జరిగిందని, ఒరిస్సాలో ఒక బ్రిగేడియర్ కూతురిపై పోలీసు స్టేషన్ లో పోలీసు అధికారులే దారుణ లైంగిక హింసకు పాల్పడ్డారని, కలకత్తాలో డాక్టర్ ను అత్యాచారం చేసి హత్య చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాలని, పింఛన్లు సకాలంలో ఇవ్వాలని, నూతన రేషన్




కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 150 మంది మహిళలతో ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఈ మహా సభలో 19 సభ్యులతో నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. వైరా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా మాడపాటి సుజాత, తోట కృష్ణవేణి ఎన్నికయ్యారు. దుద్దుకురి వీరమ్మ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు రమణ, ఐద్వా నాయకులు గుడిమెట్ల రజిత, సీలం పకీరమ్మ, మాజీ ఎంపీపీ బొంతు సమత, బత్తుల ప్రమీల, బందెల అమృతమ్మ, చింతనిప్పు సులోచన, గుమ్మా సాయిలక్ష్మీ, కంసాని మల్లికా, యాదగిరి కళావతి, ఉప్పెర్ల రాణి, దేవళ్ళ మంగా, తాటి క్రిష్ణకుమారి, చావా కళావతి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ మేళ



కల్లూరు సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి): శనివారం ఉదయం 9 గంటల నుండి కల్లూరు నూతన బస్టాండ్ నందు 50% రాయితీతో కూడిన బస్సు పాస్ లను దివ్యాంగులకు ఉచితంగా అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఒక ప్రకటన తెలిపారు.అర్హులైన దివ్యాంగులందరికీ 50% రాయితీతో కూడిన బస్ పాస్ లను అందించనున్నట్లు ఆమె తెలిపారు. అర్హులైన దివ్యాంగులు అందరూ సదరం సర్టిఫికెట్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,ఒక పాస్ ఫోటో తీసుకొచ్చి బస్ పాస్ ను పొందవచ్చన్నారు.దివ్యాంగులు ఈ పాస్ లతో పల్లె వెలుగు,ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చునని,మండల పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఇచ్చిన హామీలు మరిస్తే అధోగతే

## సీపీఐ(ఎం) నేత పీ.సోమయ్య.

కారేపల్లి సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిస్తే అధోగతి పాలుకాక తప్పదని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య హెచ్చరించారు.సింగరేణి మండలం మాణిక్యారం1,2, ఎర్రబోడు గ్రామశాఖల సమావేశం శుక్రవారం రేపాకుల లాలయ్య నగర్‌లో జరిగింది. ఈసభలో పీ.సోమయ్య మాట్లాడుతూ అధికారంలోకి రావటానికి బూర్జువా పార్టీలు హామీ గుమ్మరించటంలో వాటిని అమలులో షరతులు పెట్టటం, అసంపూర్తిగా అమలు చేయటం సర్వసాధారణంగా మారిందని విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా కోసం రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. పెట్టుబడుల కాలం కావటంతో రైతులు ఒత్తిడికి గురవతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల చేసిన దప్పిదాలను పునరావృత్తం అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. చౌకదుకాణాలను బలోపేతం చేయటం ద్వారా పేదలకు నిత్యావసర వస్తువులను అందించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల బాధలను వదిలేసి మందిరాలు, మతం అందిపుచ్చుకుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యమయ్యాయన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూరాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో ఆరంభశూరత్వం కనపిస్తుందని విమర్శించారు. గిరిజన, గిరిజనేతర పోడు సమస్యకు పరిష్కారం రాలేదని, సీతారామ ప్రాజెక్టు నీరు మండలానికి అందేలా వైరా ఎమ్మెల్యే ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. మాణిక్యారం%-%మొట్లగూడెం బీటీ రోడ్డు వెంటనే చేపట్టాలని, పదోతరగతి పరీక్షాకేంద్రాన్ని మాణిక్యారంలో ఏర్పాటు చేయాలని,







పేదలందరికి పక్కా గృహాలు ఇవ్వాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులకు పెన్షన్ ఇవ్వాలని మహాసభలోతీర్మానాలు చేశారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించి పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు రేపాకుల వీరభద్రం ఎగరవేశారు. కార్యదర్శులుగా కరపటి సీతారాములు, పోతర్ల నాగేశ్వరరావులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, కొండబోయిన ఉమావతి, కొత్తూరి రామారావు, ధారావత్ వస్రాం, పాయం వరలక్ష్మి, రేపాకుల వీరమ్మ, కల్తీ రామచంద్రు, వడ్డూరి వీరబాబు, పండగ కొండయ్య, కుర్సం శ్రీను, దమ్మాలపాటి ప్రభాకర్, కాటేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు

# మీనవోలు గ్రామంలో స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలు





ఎర్రుపాలెం, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి :శవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత సేవ పక్షోత్సవాలలో భాగంగా మీనవోలు గ్రామంలో శ్రీ భాస్కర మెమోరియల్ విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త తొలగించడం, ముళ్ళ కంపల్లి నరకడం, ఎగుడు, దిగుడు గా ఉన్నటువంటి మార్గాలను సరి చేయడం లాంటివి చేపట్టారు. పరిశుభ్రతపై పౌరులను చైతన్యం పరచడం, టైర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ బాటిల్స్, వాడని నీటి తొట్లు నిల్వ ఉన్న మురుగు నీటిలో మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు కలిగించే దోమలు గుడ్లు పెడతాయని పరిసర ప్రాంతాల్లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ, స్కూల్ డైరెక్టర్ సూర్యనారాయణ, ప్రిన్సిపల్ వేంకటేశ్వర రావు, సహాయకులు శ్రీదేవి, బాజీ, ఉపాధ్యాయులు గిరిబాబు, షేక్ ఒలిషా పాల్గొన్నారు.

# సింగరేణి ఎంపీ ఓ గా రవీంద్ర ప్రసాద్.

కారేపల్లి,సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:సింగరేణి మండల ఎంపీఓ గా మల్లెల రవీంద్ర ప్రసాద్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. చింతకాని మండలం నుండి సింగరేణి బదిలీపై రాగా సింగరేణి ఎంపీఓ పర్వీన్ కైసర్ బదిలీపై చింతకాని వెళ్లారు.కాగా విధుల్లో చేరిన మొదటి రోజే గ్రామపంచాయతీ సిబ్బందితో మండల కార్యాలయ ప్రాంగణంలో రహదారికి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు నరికించి,చెత్త పొదలను తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించాలని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించి,గ్రామ



ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.

## లిఫ్ట్ కింద ఉన్న పంటలను పరిశీలించిన ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి



కల్లూరు సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని బత్తులపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద ఉన్న పంటలను సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు వి.శ్రీనివాస రెడ్డి శుక్రవారం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా పడిన వర్షాల వలన కొంతవరకు రైతులకు ఇబ్బందులు తొలిగాయని పంటలు ఎండిపోవడం జరగలేదని, బత్తులపల్లి ఎత్తిపోతల పథకం మరమ్మతులు ఇంకో 4 లేదా 5 రోజుల్లో పూర్తి చేయకపోతే పంటలు దెబ్బ తినే అవకాశం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో కల్లూరు మండల వ్యవసాయ అధికారి ఎం రూప,బత్తులపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి కె.వెంకట రమణ,రైతులు కొర్ర నరసింహ,గుగులోతు రాంబాబు, తాళ్లపూరెడ్డి శివ రామ కృష్ణ రెడ్డి, అవులూరి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల పి ఆర్ టి యు అధ్యక్ష,కార్యదర్శులుగా బాలినివెంకటరెడ్డి ,వాంకుడొత్.మంగీలాల్.



కారేపల్లి, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పి ఆర్ టి యు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లి ఉన్నతపాఠశాల ఆవరణ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి,%=%.రంగారావు,రాష్ట్ర బాద్యులు గుత్తా. శ్రీనివాసరావు సమక్షం లో ఎన్నికల అధికారిగా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మ రెడ్డి వ్యవహరించగా సభ్యులందరు నూతన కమిటీని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బాలిని.వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి గా వి.మంగీలాల్ అసోసియేట్ అధ్యక్షులుగాఏ. శంకర్ జఉపాధ్యక్షులుగా ఎల్.సాంబశివరావుమహిళా ఉపద్యక్షురాలిగా ఆర్.అపర్ణ,,మహిళాార్యదర్శిగాబి.కమలకార్యదర్సులుగాఎండి.జాకీర్ బాబా,సత్యనారాయణ,పి.చంద్రశేఖర్,బి.రాందేవ్,ఆర్.చెన్నయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

# జీళ్ళచేర్వు గ్రామంలో ఘనంగా పోషణ మహోత్సవాలు

**ముఖ్య అతిథిగా హాజరైన తాసిల్దార్ సురేష్ కుమార్**

**తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం. సిడిపిఓ. సరస్వతి**







కూసుమంచే సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి : కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచేర్వు గ్రామంలో స్థానిక రైతు వేదిక హాలులో శుక్రవారం తిరుమలాయపాలెం ఐసి డి ఎస్ ప్రాజెక్ట్, సిడిపిఓ సరస్వతి, ఐ సి డి ఎస్ సెక్టార్ సూపర్వైజర్ల రమాదేవి, సువర్చల, ఉమా, పుష్ప ఆధ్వర్యంలో పోషణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి మండల తాసిల్దార్ సురేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు అంగన్వాడీ టీచర్లకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా తాసిల్దార్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. పోషణ మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అంగనవాడి టీచర్లు తయారు చేసుకొని వచ్చిన పోషక పదార్థాలను రుచిని తాసిల్దారు పరిశీలించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. తిరుమలయపాలెం ప్రాజెక్టు అధికారి సిడిపిఓ సరస్వతి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని అన్నారు. గర్భిణీలు బాలింతలు, కిషోర్ బాలికలు రక్తహీనత పడకుండా పోషిక ఆహార ఆకుకూరలు పాలు పండ్లు చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రుపాలు పట్టించాలని ,ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని అన్నారు. తర్వాత నుండి తల్లిపాలుతో పాటు అనుబంధ ఆహారం అందించాలని సూచించారు. ప్రతి నెల పిల్లలు బరువు హెచ్చు ,తగ్గలు చూసుకోవాలని బరువు లేని పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని తెలిపారు. పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రలకు పంపాలని సిడిపిఓ సరస్వతి కోరారు. పిల్లలకు ఆటపాట కథలు శాస్త్రీయ పరిజ్ఞానంతో చదువు నేర్పిస్తామని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాట్లాడుతూ తల్లులు గర్భవతులు ఎక్కువగా రక్తహీనత బారిన పడకుండా అన్ని రకాల ఆహార పదార్థాలు భోజనంలో చేర్చాలని వివరించారు. గ్రామాలలో మహిళలు ఎక్కువగా మునగాకు, గోంగూర ఆకు బచ్చల కూర, ప్రతి మహిళ ఇండ్లలో పెరటి తోటలో పెంచుకోవాలని వివరించారు. పిల్లలు ఎటువంటి జబ్బులకు గురికాకుండా ఆరోగ్యవంతులను చేయవలసినదిగా బాధ్యత తల్లులపై ఉందని, అంగన్వాడి కేంద్రంలో ప్రతినెల బిడ్డ బరువు చూపించి తగు సలహాలు పొందాలని వారు సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు మూడు సంవత్సరాల దాటిన పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వసంత అభియాన్ ప్రాజెక్ట్ అధికారి రాకేష్, ఎచ్.వి. విజయ భారతి, ఏఎన్ఎంలు అనసూర్య, గ్రామ దీపికలు మౌనిక, నాగమణి, ఆశ వర్కర్లు. మంగమ్మ, రాధిక, అంగన్వాడి టీచర్లు ఆదిలక్ష్మి, సరిత, నిర్మల, పద్మ ఉపేంద్ర, శ్రావణి, రేణుక, కవిత, రాజమ్మ, లక్ష్మి ఇందిరా, జయమ్మ, అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.



కారేపల్లి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి:సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇంచార్జ్ ఎంపీడీవో ఎం రమేష్, ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్, సిబ్బంది బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్లకు వ్యతిరేకంగా తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని పలువురు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశ ఉద్యమాలలో పాల్గొన్న ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోషమ్మకు నివాళులర్పించిన నాయకులు, ఉపాధ్యాయులు..



తల్లాడ, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు మాతృమూర్తి రోషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, సిపిఎం, నాయకులతోపాటు ఉపాధ్యాయులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాస్ రావు, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, ఉపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వర్లు తదితరులు గోవిందు శ్రీనును పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో పిన్ని హరీష్, ఆదినారాయణ, తదితరులు ఉన్నారు.

# గర్భిణీలు,బాలింతలకు ఐసిడిఎస్ అందిస్తున్న సేవలు అభినందనీయం.





## ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్.

కల్లూరు సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి): గర్భిణీలు బాలింతలు చిన్నారులకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలు అభినందనీయమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. కల్లూరు పట్టణములోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో కల్లూరు ప్రాజెక్టు సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రీయ పోషణ కార్యక్రమంలో మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ చిన్నతనము నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో నేర్చుకున్న విద్య భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుంది అన్నారు.ఆటపాటలతో క్రమశిక్షణ కలిగిన విద్యాబోధన అంగన్వాడీ కేంద్రాల ద్వారా జరుగుతుందన్నారు. గర్భిణీలు,బాలింతల సంక్షేమం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.గర్భిణీగా గుర్తించిన దగ్గర్నుంచి అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకొని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంగన్ వాడి టీచర్లు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం స్వయంగా తయారుచేసి ప్రదర్శించి అర్థమయ్యే విధంగా తయారు చేసుకునే విధానం వివరించడం చాలా సంతోషమన్నారు.పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమన్నారు.ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ సమన్వయంతో పనిచేసి అంగన్వాడీ కేంద్రాల్లో నమోదైన గర్భిణీలు,బాలింతల సంక్షేమంతో పాటు ఆరోగ్యం పరిరక్షణ నిర్వహించాలన్నారు. గర్భిణీగా గుర్తించిన దగ్గర్నుంచి శిశువుకు రెండు సంవత్సరాలు పూర్తయ్యేవరకు అంగన్వాడి టీచర్ ఇచ్చే సలహాలు సూచనలు పాటించడంతోపాటు ఆరోగ్య శాఖ అందించే వ్యాధి నిరోధక టీకాలు, ఉచిత మందులు,అవసరమైతే ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ల చే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ 2024-25 సంవత్సరం నుంచి నూతనంగా రూపొందించిన ప్రీ స్కూల్ సిలబస్ తో చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధనకు శ్రీకారం చుట్టామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు, కొలతలు తీసుకుంటామని, ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలను సామ్,మామ్ పిల్లలుగా గుర్తించి ప్రభుత్వ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి డాక్టర్ల సలహాలు సూచనలతో అవసరమైన అదనపు పోషకాహారాన్ని అందిస్తామన్నారు. అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతం నిర్వహించి చీర,సారే, పసుపు కుంకుమ,పువ్వులు,పండ్లు, గాజులు,సలిమిడి,స్వీట్స్ తో ఒడి నింపే కార్యక్రమం నిర్వహించారు.చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాంబశివుడు,ఎంపీడీవో చంద్రశేఖర రావు,కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్య కాంత్,ఎం ఈ ఓ నివేదిత, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,ఏ సిడిపివోలు రత్నమ్మ, మెహరునిస్సా బేగం,పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కొమ్మినేని బాబు, ఏపిఎం వెంకట రామారావు,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సంధ్యారాణి,సుజాత,భవాని, వెంకటమ్మ,సత్యావతి,రోజా, మల్లీశ్వరి,రాజ్యలక్ష్మి,అనురాధ, రత్నకుమారి,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో యుడైస్ సమాచారం కచ్చితంగా ఉండాలి.. ఎం.ఈ.ఓ.



సత్తుపల్లి సెప్టెంబర్27 ప్రజా జ్యోతి.: సత్తుపల్లి మండలం పరిధిలోగల పాఠశాలలో కచ్చితంగా, యు డైస్ సమాచారం ఉండా లని మండల విద్యాధికారి నక్కా రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని త్రివేణి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుడైస్ నందు విద్యార్థుల సంఖ్యకు, పాఠశాల నందు భౌతికంగా ఉన్న విద్యార్థుల సంఖ్యకు తేడా ఉండ కూడదని, విద్యార్థుల్లో వైకల్యాన్ని గుర్తించుటకు, వినియోగించు ప్రశస్త యాప్ ద్వారా ప్రతి విద్యార్థిని సర్వే చేయవలెనని తెలియ జేశారు. యు డైస్ ని పరిశీలించేందుకు మండలంలో అనేక టీము లు ఉన్నాయని అన్నారు. ఆయన వెంట స్ట్రాంగ్ టీచర్ మధుసూదనా చారి, సి ఆర్ పి పి శ్రీలత వున్నారు.

## చంద్రమౌళి మృతి నివాళు లర్పించిన ఎంఎల్ఏ..మట్టా.

సత్తుపల్లి సెప్టెంబర్27 ప్రజా జ్యోతి.: పట్టణంలోని ఝాన్సీ లక్ష్మీబాయి రోడ్ లో గల రిటైర్డ్ డిసిసిబి బ్యాంకు ఉద్యోగి దొండ పూడి చంద్రమౌళి అనారో గ్యంతో శుక్రవారం తెల్లవా రుజామున మృతి చెందినా రు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురా లు డాక్టర్ మట్టా రాగమ యి దయానంద్ ఆయన మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబానికి సానుభూతి సంతాపం వ్యక్తం చేసినారు.



## వెంకటికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు..



తల్లాడ, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలం లోనిపినపాక ఎమ్మార్పీఎస్ యూత్ ఆధ్వర్యంలో తెల్లపుట్ట కొట్టు వెంకటి అనారోగ్యంతో బాధపడుతుంటే ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. గ్రామ యువకులు, మిత్రులు 6, 500 నగదును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా నాయకుల కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ పినపాక అధ్యక్షులు ఎక్కిరాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు తేలపుట్ల చిన్న యేసు, ఎక్కిరాల చిన్ననాసయ్య తేళ్లపుట్ట కిరణ్ కుమార్, తేళ్ల పుట్ట రాంబాబు, కానిస్టేబుల్ ఎక్కిరాల కృష్ణయ్య, ఎక్కిరాల ఏసు తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛత హే సేవా...ఆరోగ్య శిబిరం



కల్లూరు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :మండల పరిధిలోని రఘునాథ గూడెం గ్రామపం చాయ తీ కార్యదర్శి పోలంపల్లి శ్రీనివాసరావు పడమటి బజార్లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా పడమటి బజార్లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించానని, అనారోగ్యంతో ఉన్నవారు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని మందులు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటే ప్రజలందరి సహకారం కావాలని అన్నారు.ప్రతి ఒక్కరు త మ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాత టైర్లు, తొట్లు,కూలర్లు,పాత వస్తువుల్లో నీరు నిలవకుండా చూడాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఫ్రైడే,డ్రై డే కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది కి సహకరించాలని కోరారు.ఆరోగ్య సిబ్బంది చెప్పే సూచనలు తూచా తప్పకుండా పాటించి మీ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన అన్నా రు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉమారాణి,ఆశ జానపాటి సావిత్రి, శారద గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ హిల్స్ లో చోరీ

ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి: గత కొంతకాలంగా శ్రీరామ్ జరగటంతో ఈ ప్రాంత వాసులు భయాందోళనకు గురవుతున్నారు. శ్రీరామ్ నివాసం ఉంటున్నకోలపుడి లతా రోజా రాజకుమారి శ్రీరామ్ హిల్స్ లో నివాసం ఉంటున్నారు. గత వారం రోజుల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో ఉంటున్న తన కుమారుడి ఇంటికి వెళ్లి ఈరోజు ఉదయం వచ్చేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్నటువంటి 8 తులాల బంగారపు వస్తువులను దొంగిలించుకొని పోయినారు అని ఫిర్యాదు చేయగా అర్బన్ పోలీస్ లు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా గాదే రాము అనే వ్యక్తి శ్రీరామ్ హిల్స్ ఉంటున్నాడు. కుటుంబంతో కలిసి గురువారం సాయంత్రం మహబూబాబాద్ వెళ్లి మరల తిరిగి శు క్రవారం ఉదయం తన ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపుల తాళం పగలగొట్టి బెడ్రూంలోని బీరువాలోని 6 తులాల బంగారపు వస్తువులు మరియు నగదు 50వేల రూపాయలు గల వాటిని ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకొని పోయినారని ఫిర్యాదు రిపోర్ట్ ఇవ్వగా ఎఫ్. ఐ.ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టీపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక




**అధ్యక్షుడిగా వి. యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా జే. భద్రు**

కూసుమంచి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి: కూసుమంచి టీపీటీఎఫ్ మండల కార్యవర్గ సమావేశం శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీ యాకయ్య (యూపీఎస్ ముత్యాల గూడెం) ప్రధాన కార్యదర్శిగా జర్పుల భద్రు (పీఎస్ గన్యా తండా) ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సృజన, శివరాం, మదనాచారి,కార్యదర్శులు ఉపేందర్, శంకర్, నాగేందర్, జ్యోతి ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఏవీ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి విజయ్, ఎన్నికల పరిశీలకులుగా ఉమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్య రంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పీఆర్సీ ప్రకటించాలని వారుడిమాండ్ చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం ప్రతి ఒక్కరు బాధ్యత



ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 23 డివిజన్ ముస్తఫా నగర్ నెంబర్ 4 ఏరియాలో ఇంటింటి చెత్త స్వీకరణ మరియు తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలని స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగముగా ఇంటి వాళ్లతో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాళ్లను తడి పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించవలసిందిగా కోరారు.వారానికి రెండు గంటలు చొప్పున లేదా సంవత్సరానికి 100 గంటల చొప్పున పని చేస్తానని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని మా వీధిలో మరియు మాకు తెలిసిన వారితో శుభ్రంగా ఉంచేలా వారికి చెప్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్, సానిటరీ జవాన్లు మరియు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు. ముస్తాప నగర్ నాలుగో లైన్ కు సంబంధించిన ఇంటి నిర్వాహకులు అనగా ఇంటి యజమానులు ఆ ఏరియాలో గల ప్రజలు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు





**కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు .సరిత**

కూసుమంచి సెప్టెంబరు 27 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలం పరిధిలోని మల్లాయిగూడెం , హత్య తండా గ్రామాల్లో ఇటీవల నీరు లేక ఎండిపోయిన వారి పొలాలలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పరిశీలించారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షం సమృద్ధిగా ఉండటంతో కొద్దిపాటిగా ఎండిపోయిన పొలాలు కూడా తిరిగి కోలుకున్నాయని, 20కేజీల యూరియా, 10 కేజీల పోటాష్ ను వాడడం వలన వారి పైరు మరింత త్వరగా కోలుకుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవితేజ, వంశీ రైతులు పాల్గొన్నారు.

# వరద బాధితుల పునరావాసానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి**

**వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్లు త్వరితగతిన అందించేందుకు కార్యాచరణ**

**స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు ద్వారా ఆర్థిక తోడ్పాటు**

**వరద సహాయక చర్యలపై డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ (డి.ఎస్.ఎస్.ఎస్.కే) ఫాదర్ లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:వరద బాధితుల పునరావాసానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి వరద సహాయక పునరావాస చర్యలపై డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ, ఖమ్మం (డి.ఎస్.ఎస్.ఎస్.కే) ఫాదర్ లతో సమావేశం నిర్వహించారు. ఖమ్మంలో వచ్చిన వరదల నేపథ్యంలో డి.ఎస్.ఎస్.ఎస్.కే సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరద సహాయక చర్యల వివరాలను కలెక్టర్ కు వివరించారు. వరదల నేపథ్యంలో ఇంకా చేయాల్సిన పనులు, సహాయం ఏమైనా ఉంటే తెలియజేయాలని డి.ఎస్.ఎస్.ఎస్.కే. సొసైటీ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్ధరణకు జిల్లా అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా, వేగవంతంగా పూర్తి చేశాయని అన్నారు. గంటల వ్యవధిలో కుంభవృష్టి వర్షం వల్ల మున్నేరు నదికి గతంలో ఎన్నడూ లేనంతగా భారీగా వరదలు వచ్చాయని, తక్కువ నష్టాలతో అధిగమించామని కలెక్టర్%ష్ట్ర% తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే దిశగా పునరావాస చర్యలు చర్యలు తీసుకుంటామని, దీనికి డి.ఎస్.ఎస్. ఎస్.కే. సొసైటీ సహకారం అవసరమని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో దాదాపు 10 వేలకు పైగా కుటుంబాలకు వరదల వల్ల నష్టం జరిగిందని, ముందస్తుగా బాధితులకు అవసరమైన విద్యా , రెవెన్యూ మొదలగు సర్టిఫికెట్లు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. వరద బాధితులకు ఉపాధి కల్పనకు వివిధ ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పిస్తూ స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు.స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు, చిన్న, చిన్న వ్యాపారాల నిర్వహణ వంటి అంశాలలో వరద బాధితులకు అవసరమైన శిక్షణ కల్పించేందుకు డి.ఎస్.ఎస్.ఎస్.కే. సొసైటీ సహకరించాలని, భవిష్యత్తులో వచ్చే వరదల వల్ల నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ సురేష్, ఖమ్మం మేత్రాసన గురువులు ఫాదర్ అమల్, ఫాదర్ సెల్విన్, ఫాదర్ తప్పేట శౌరీ, ఫాదర్ సుధాకర్, ఫాదర్ బత్తుల జయరాజు, ఫాదర్ ఐసక్, ఫాదర్ గోరంట్ల చార్లెస్, మదర్ థెరిస్సా సిస్టర్స్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపంద మాస్ లైన్ నుండి కామ్రేడ్ బొల్లికొండ వీరయ్య న్యూ డెమోక్రసీ లో చేరిక

కూసుమంచి సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి : కూసుమంచి మండలం ముత్యాల గూడెం గ్రామానికి చెందిన బొల్లి కొండ వీరయ్య 2022 నుండి ప్రజా పం దా మాస్ లైన్ లో మండల నాయకుడుగా పనిచేస్తూ శు క్రవారం కామ్రేడ్ బొల్లికొండ వీరయ్య న్యూ డెమోక్రసీ పార్టీ సిద్ధాంతాలు.పోరాటాలు బాగున్నవని భావించి తన మాతృ సంస్థ అయిన న్యూ డెమోక్రసీలో పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి స్వాగతిస్తూ కామ్రేడ్ వీరన్న కు పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి మతోన్మాద ప్రభుత్వం సంస్కరణల పేరుతో పెద్ద నోట్ల రద్దు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలు. అటవీ సంరక్షణ నియమాలు 2022. ప్రభుత్వ పరిశ్రమలు అమ్మటం. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం. నూతన విద్యా విధానం పేరుతో జ్యోతిష్య శాస్త్రం. మనువాదం. ఉప పిడి చట్టాలను అమలు చేయటం. నిరుద్యోగులను గాలికి వదిలేయటం ఇంకా అనేక ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన ఈ సమయంలో చీలికలు



పాలకవర్గాలకు తోడు పడతాయి తప్ప ప్రజలకు మేలు చేయవని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కూసుమంచి సబ్ డివిజన్ కార్యదర్శి ఐ వెంకన్న, రైతు కూలి సంఘం కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు మాతంగి రామస్వామి, చెరుకుపల్లి వీరయ్య, బుల్లి కొండ వీరయ్య, దాసరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు..



## పాల్గొన్న ఎంఎల్ఏ.

సత్తుపల్లి సెప్టెంబర్27 (ప్రజా జ్యోతి.: భారత జాతి ముద్దు బిడ్డ, సర్దార్ షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలను, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం, చిన్న వయసు లోనే ఉరి తాళ్లను ముద్దాడి,వీర పోరాట యోధుడు అని,దేశానికి ఎంతో సేవ చేశారు అని ఆయన సేవలను కొనియాడారు.అనంతరం ఆయన విగ్రహ నిర్మాణ కోసం భూమి పూజ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,రఫీ,కమల్ పాషా, రాకేష్,దొడ్డ శ్రీను,దండు ఆది నారాయణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చరిత్ర పట్ల విద్యార్థినులకు అవగాహన ఉండాలి



## జెడ్పి సిఇఓ దీక్ష రైనా

## విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం.

ఖమ్మం, సెప్టెంబర్ 27, నిజాయితీ:విద్యార్థులకు చరిత్ర పట్ల అవగాహన ఉండాలని, ఇందుకై విజ్ఞాన, విహార యాత్రలు చేపట్టాలని జెడ్పి సిఇఓ దీక్ష రైనా అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని నేలకొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు విజ్ఞాన యాత్రలో భాగంగా నేలకొండపల్లి బౌద్ధ స్థూప సందర్శన చేశారు. జిల్లా పర్యాటక అధికారి బి. సుమన్ చక్రవర్తి బౌద్ధ స్థూపం చరిత్ర, దాని విశేషాలు సమగ్రంగా విద్యార్థినులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి సిఇఓ చరిత్ర పట్ల అవగాహనతోనే అభివృద్ధి సాకారమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎల్ ఎన్ సర్వేను పరిశీలించిన డైట్ ప్రిన్సిపాల్



బోనకల్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి : మండలంలోని ఆళ్లపాడు, చిరునోముల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మూడవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ సర్వేను డైట్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ పరిశీలించారు.విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించేందుకు బీఈడీ చాత్రోపాధ్యాయులచే ఒక్కొక్క విద్యార్థిని ప్రత్యేక యాప్ ద్వారా పరీక్షిస్తున్నారు. ఎంపిక చేసి వాటిల్లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి తగు నివేదికను రాష్ట్ర విద్యాశాఖకు పంపిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సత్యనారాయణ రాజు, ఎంఈఓ దామాల పుల్లయ్య, ఉపాధ్యాయులు సిహెచ్ రవికుమార్ ఉన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.



ముదిగొండ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ) : తెలంగాణ పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, సంఘసంస్కర్త రాజారా మ్మోహన్ రాయ్ వర్ధంతి వేడుకలను తాసిల్దార్ కార్యాలయంలో శు క్రవారం నిర్వహించారు.ఈసందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ, రాజా రామ్మోహన్ రాయ్ చిత్రపటాలకు తాసిల్దార్ కె సునీత ఎలిజిబెత్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి సేవలందించిన లక్ష్మణ్ బాపూజీ, సా మాజిక సంస్కరణ ఉద్యమాలు ప్రారంభించిన రాజా రామ్మోహన్ రాయ్ సేవలను తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ కొనియా డారు. ఈకార్యక్రమంలో ఆర్ఐలు ఎస్కె వహీదాబేగం, ప్రసన్నకుమార్, యు డిసి నాగలక్ష్మి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితుడుకు తుపాకుల రూ 10 వేలు ఆర్థిక సహాయం.



ముదిగొండ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ) :మండలపరిధిలో వనంవారికిష్టాపురంలో గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురై గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న గోదా నాగరాజు అనే వ్యక్తికి వైద్య చికిత్స నిమిత్తం ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి శుక్రవారం రూ 10 వేలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు.ఈసందర్భంగా ఆర్థిక సహాయం అందించిన చైర్మన్ తుపాకుల యలగొండస్వామికి నాగరాజు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బాపూజీని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**కొత్తగూడెం :** నేటి యువతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.శు క్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలు సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాపూజీ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, అయనను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు దానం చేసిన త్యాగశీలి అని కొనియాడారు. ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## రైతు గోస వినేది ఎవరు..?

-మొదటిపేజీ తరువాయి

రైతులు ఆవేదన చెందారు.పంటలు ఎండిపోతున్న అధికారులు పట్టించుకోరా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.ఎన్ ఎస్ పి అధికారుల పర్యవేక్షణలో ఉన్న ఎత్తిపోతల పథకం విషయంలో అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని రైతులు అడుగుతున్నారు.లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కళ్ళముందే పంటలు ఎండిపోతా ఉంటే కడుపు తరుక్కుపోతుందని వడ్డీలకు తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టామని ఇప్పుడు పంటలు ఎండిపోతే మా పరిస్థితి ఏమిటని అన్నారు.పంటలు పండగ పోతే తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని, మా కుటుంబ జీవనం ఎలా కొనసాగుతుందని వారు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా జిల్లా మంత్రులు,జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేపట్టి రైతుల పంటలు కాపాడాలని కోరుతున్నారు.ఆరు నెలలు గడిచిన ట్రాన్స్ఫార్మర్ విషయంలో ఎటువంటి చర్యలు చేపట్టకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయా...?

**ఈఈ వివరణ ..** ఎన్ఎస్పి ఈ ఈ లక్ష్మీనారాయణ ను వివరణ కోరగా దానికి సంబంధించి ఆయకట్టు రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ తీసుకొని వస్తే ఎస్టిమేషన్ వేసి ఉన్నత అధికారులు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# సమగ్రాభివృద్ధి తుమ్మల ధ్యేయం





### ఖమ్మం కార్పొరేషన్ చైర్ పర్సన్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి:** ఖమ్మం నగర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు పనిచేస్తున్నారని ఖమ్మం నగరపాలక సంస్థ చైర్ పర్సన్ పునుకొల్లు నీరజ తెలిపారు.ప్రజా సమస్యలన్నింటిని కాంగ్రెసు సర్కార్ పరిష్కరిస్తుం ఎదన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి రాగానే వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచనల మేరకుకళ్యాణ లక్ష్మి చెక్కులను 31,33,34,35,46,48 డివి జన్లలో పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తుమ్మల యుగేందర్ స్థానిక కార్పొరేటర్లు మరియు కాంగ్రెస్ నాయకులు రుడవత్ రమాదేవి, బాణాల లక్ష్మణ్, బెడదం సత్యనారాయణ, సింగం అంజయ్య, తల్లాడ రమేష్, లక్కీ ఉపేందర్, సాధే శంకర్, నల్లపు శ్రీనివాస్, వెంౖడు , వెంకన్న, రజ్జి, బోజడ్ల సత్యనారాయణ, మొంగ, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు

# ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి!

**రుణమాఫీ విషయంలో ప్రభుత్వానికి డెడ్ లైన్..?**

**దసరాలోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలిదంటే**

**రైతులందరితో కలిసి సచివాలయం ముట్టడిస్తాం..**

**ఎమ్మెల్యే హరీష్ రావు**




**సిద్దిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో రైతులు నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు. ఏదో సామెత అన్నట్టు పాలేవో నీళ్ళేవో తేలాలంటే కొద్దిగా టైం పడుతది.కెసిఆర్ ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండే కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉంది అనేది అందరికీ అర్థమైంది.కెసిఆర్ ముఖ్యమంత్రి కాకముందు రైతుల పరిస్థితి ఎలా ఉండే. రైతులకు ఎరువు బస్తా కావాలంటే పొద్దున ఐదు గంటలకు చెప్పు లైన్లో పెడితే ఒక్క ఎరువు బస్తా దొరికేది.రైతులను ఎరువు బస్తాల కోసం లైన్ల నిలబెట్టింది కాంగ్రెస్.కెసిఆర్ ప్రతి ఊరికి ఎరువులను లారీల్లో పంపి రైతులకు అందించారు.కెసిఆర్ రాకముందు కాలిపోయే మోటర్లు పేలిపోయే ట్రాన్స్ఫార్మర్లు.కెసిఆర్ వచ్చినంక 24 గంటల కరెంటు ఇచ్చిండు. ట్రాన్స్ఫార్మర్లు కాలకుండా కడుపునిండా రైతులకు కరెంటు ఇచ్చిండు.కాంగ్రెస్ పాలనలో దొంగ రాత్రి కరెంట్ వచ్చేది. కెసిఆర్ 24 గంటలు కరెంట్ అందించాడు

మళ్ళీ కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్ఫార్మర్లు.కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఏదో మీటింగ్ లో అంటున్నారు కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటలు కరెంటు ఎట్లా వచ్చింది ఇప్పుడు ఎందుకు వస్తలేదని కరెంట్ అధికారులను అడుగుతుంది.

కేసీఆర్ ఉండంగా ఫార్మరే ఫస్టు. కరోనా వచ్చినప్పుడు 45 రోజులు లాక్ డౌన్ ఉంటే గవర్నమెంట్ కి రూపాయి ఆదాయం లేదు. ఐనా కేసీఆర్ రేషన్ కార్డు మీద 1500 రూపాయలు ఇచ్చిండు. బియ్యం పంపిండు అందర్నీ ఆదుకున్నాడు.కరోనా వచ్చినప్పుడు కూడా రైతులకు రైతుబంధు వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్.గవర్నమెంట్ కి ఆమదానం లేకపోయినా ఎమ్మెల్యేల, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు కానీ రైతులకు మాత్రం రైతుబంధు ఇచ్చిండు.అది కేసీఆర్కు రైతు మీదున్న ప్రేమ. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైంది? కరోనా లేదు అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడం లేదు.కెసిఆర్ ఉండగా నాట్లు పడే వరకు రైతుల ఫోన్లలో టింగు టింగ్ అని రైతుబంధు పడేది.ఇప్పుడు నాట్లు అయి, కలుపై, పంటకు మందు కొట్టుడు కూడా అయిపోయింది. పంట కోతకు ఉన్నా, దసరా పండుగ దగ్గరకు వస్తున్నా ఇంకా రైతుబంధు పడలేదు.మాటలు మాత్రం కోటలు దాటుతాయి. అన్ని వంకర మాటలే కానీ రైతులకు మాత్రం రైతుబంధు వేస్తలేడు రేవంత్ రెడ్డి.రైతుబంధుకు కెసిఆర్ ఉండంగా ఎకరానికి 4000 ఇచ్చిండు. మల్ల గెలిస్తే 5000 ఇస్తానని ఇచ్చిండు. మళ్లీ గెలిస్తే 8000 చేస్తా అన్నాడు గెలిస్తే చేస్తుండే.గ్రెస్ గెలిచి 7,500 రైతుబంధు ఇస్తా అన్నారు. పోయిన యాసంగికి 5000 ఇచ్చింద్రు. ఈ పంటకు మొత్తానికి ఎగబెట్టారు.రైతులను అప్పుల పాలు చేస్తున్నడు రేవంత్ రెడ్డి. పంట పెట్టుబడి కోసం రైతులు అప్పులు చేసే పరిస్థితి ఏర్పడింది.అబద్దాలు చెప్పి కుంటి సాకులు చెప్పి ఇప్పటిదాకా రైతులకు రైతుబంధు పైసలు ఇవ్వలేదు.రాష్ట్రంలో రైతులను ఆగం చేయడం కాదా? కెసిఆర్ ఒక్క సారి కాదు 11 సార్లు రైతుబంధు ఇచ్చిండు. ఊరు ఊరుకి కొనుగోలు కేంద్రాలు పెట్టి టైం కు వడ్లు కొనుడు అయినా, వడ్లను కొన్న పైసలు కూడా మూడు రోజులనే రైతులకు అందించిండు కేసీఆర్.కేసీఆర్ వచ్చినంకనే రైతుల భూముల విలువలు పెరిగినాయి.కెసిఆర్ రాకముందు ఎకరం 5 లక్షలు కూడా పోకపోయేది. కేసీఆర్ వచ్చినంక 24 గంటలు కరెంటు ఇచ్చి చెరువులు మంచిగా చేసి రిజర్వాయర్లు కట్టి రెండు పంటలు నీళ్లు ఇచ్చి రైతు విలువ పెంచిండు. రైతు విలువతో పాటు రైతు భూమి విలువ కూడా పెరిగింది. కాంగ్రెస్ వచ్చింది రైతు విలువ తగ్గించింది.రైతుబంధు ఎగపెట్టిండు, 4000 పెన్షన్ ఎగపెట్టిండు, అక్కచెల్లెళ్లకు 2500 ఎగపెట్టిండు, వడ్లకు బోనస్ ఎగపెట్టిండు, ఉద్యోగస్తులకు డిఏ లు ఎగపెట్టిండు, తులం బంగారం ఎగపెట్టిండు. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డివి.ఇప్పటికైనా రైతులని, ప్రజలను మోసం చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చమని నేను డిమాండ్ చేస్తున్నాను. మీరిచ్చిన హామీలను నెరవేర్చేదాక బీఆర్ఎస్ పార్టీ విడిచి పెట్టదు. దసరాలోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలి. లేదంటే రైతులందరితో కలిసి సచివాలయం ముట్టడిస్తాం.